## క్లుప్తంగా

### బీఆర్‌ఎస్‌వీ పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



పాదయాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

**యాదగిరిగుట్ట:** బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో ఈ నెల 14న నిర్వహించే పాదయాత్రను విజయవంతం చేయాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 27న వరంగల్ జిల్లాలో జరిగే బీఆర్‌ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ చేపట్టే పాదయాత్ర పోస్టర్లను ఆమె శనివారం యాదగిరిగుట్టలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్స్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, ఒగ్గు శివ కుమార్, ఆలేరు నియోజకవర్గం అధ్యక్షుడు ర్యాకల రమేష్ యాదవ్, బెజ్జరబోయిన మహేష్, పశ్చిమట్ల వంశీ, కంకల మహేష్, ఏర్పుల అరవింద్, గడ్డం సతీష్, మున్నా, అకిరెడ్డి శ్రవణ్, పవన్ తదితరులున్నారు

### నేడే మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం

**చౌటుప్పల్:** వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం మార్కెట్ ప్రాంగణంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాజరుకానున్నారు. ఈమేరకు శనివారం మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డితో పాటు ఇతర నాయకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుర్వి నర్సింహ, మాజీ సర్పంచ్ పాశం సంజయ్‌బాబు, రామాలయం అధ్యక్షుడు బొబ్బిళ్ల మురళి, నాయకులు మొగుదల రమేష్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎండీ బాబాషరీఫ్, కంచరకుంట్ల రాంరెడ్డి, ఎండీ ఎజాస్‌పాషా పాక చిరంజీవి, గుండెబోయిన అయిలయ్య, మహేష్‌యాదవ్, చింతల సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ జర్నలిస్టుకు ఉగాది పురస్కారం



అవార్డు అందుకుంటున్న ఎస్.ఎన్.చారి

**మోత్కూరు:** తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఉత్తమ జర్నలిస్టుగా ఎంపికైన మోత్కూరుకు చెందిన సీనియర్ జర్నలిస్టు ఎస్.ఎన్.చారి శనివారం ఉగాది పురస్కారం అందుకున్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో సుప్రీం కోర్టు రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ పురస్కారం అందజేశారు. ఉభయ రాష్ట్రాల్లో 34 విభాగాల్లో 100 మంది జర్నలిస్టులు ఎంపిక కాగా సామాజిక బాధ్యత, భద్రత విభాగంలో తొలి అవార్డును ఎస్.ఎన్.చారి అందుకున్నారు.

### కొమ్మాయిగూడెంలో బీజేపీ నేతల శ్రమదానం

**రామన్నపేట:** మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయ్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం బీజేపీ నాయకులు కొమ్మాయిగూడెం గ్రామంలో శ్రమదానం నిర్వహించారు. ఈసందర్భంగా పలు కాలనీల్లో పిచ్చిమొక్కలు, గడ్డి తొలగించి శుభ్రం చేశారు. అనంతరం జరిగిన బూత్‌కమిటీ సమావేశంలో పార్టీ దళితమోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య మాట్లాడారు. ఈనెల 13 నుండి 25 వరకు అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈనెల 13న అంబేడ్కర్ విగ్రహాలకు అభిషేకాలు చేయాలని, 14న జయంతి ఉత్సవాలు, 25న సమ్మేళనాలు నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు. సమావేశంలో పార్టీ రాష్ట్రకౌన్సిల్ సభ్యుడు వనం అంజయ్య, బెల్లి లింగస్వామి, రేపాక లింగస్వామి, బోయపల్లి ప్రవీన్, కంచి రమేష్, బాణాల దామోదర్ రెడ్డి, ముగ్గు నర్సింహ పాల్గొన్నారు.

### పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

**ఆత్మకూరు(ఎం):** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఆత్మకూర్ (ఎం) మండలంలోని కూరెల్లలో శనివారం సీపీఎం ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం మాట్లాడుతూ వంట గ్యాస్ సిలిండర్‌పై రూ. 50 పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వంట గ్యాస్ ధర 130 శాతం, డీజిల్‌ధర 74 శాతం పెరిగిందన్నారు. పెంచిన ధరలు తగ్గించే వరకు సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య, నాయకులు సత్తయ్య, బాసయ్య, నాగయ్య, గీత, మారెమ్మ, లక్ష్మి, సునిత, అండాలు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞానం పంచని గ్రంథాలయం!

- కనీస వసతులు లేవు
- అభ్యర్థులు చదువుకునేందుకు పోటీ పరీక్షల పుస్తకాలు కరువు
- పాఠకులు లేక వెలవెలబోతున్న భూదాన్‌పోచంపల్లిలోని గ్రంథాలయం



చెత్తాచెదారంతో నిండిన గ్రంథాలయం ఆవరణ



పాఠకులు లేక వెలవెలబోతున్న గ్రంథాలయం

**భూదాన్‌పోచంపల్లి:** పోచంపల్లి మున్సిపాలిటీగా మారినా గ్రంథాలయం మాత్రం అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. గత ఐదేళ్లుగా శాఖ గ్రంథాలయానికి అధికారి లేడు. ఇటు అధికారులు, ప్రభుత్వ పట్టింపులేక గ్రంథాలయం తన ప్రాభవాన్ని కోల్పోతోంది. గ్రంథాలయంలో కనీస వసతులు కరువయ్యాయి. అభ్యర్థులు చదువుకోవడానికి కాంపిటేటివ్, కరెంట్ ఎఫైర్స్ పుస్తకాలు లేవు. కేవలం న్యూస్‌పేపర్లకే పరిమితమైంది. దాంతో గ్రంథాలయానికి వచ్చే పాఠకులు సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. ప్రస్తుతం రోజుకు పది పదిహేను మంది కూడా రావడం లేదు. గ్రంథాలయానికి లైబ్రేరియన్ లేనికారణంగా స్వీపరే అన్ని విధులు నిర్వర్తిస్తున్నారు.

**అటకెక్కిన డిజిటల్ లైబ్రరీ..**

పోచంపల్లి శాఖ గ్రంథాలయాన్ని డిజిటల్ లైబ్రరీగా మార్చాలనే ప్రతిపాదన కాగితాలకే పరిమితమైంది. గతంలో గ్రంథాలయ కమిటీ ప్రభుత్వానికి నివేదించినా కార్యరూపం దాల్చలేదు. ఇక గ్రంథాలయానికి ప్రతి సంవత్సరం సెస్‌రూపంలో రావాల్సిన నిధులు పక్కదారి పడుతున్నాయి. ప్రతి ఏటా మున్సిపల్ పన్నుల నుంచి సుమారు రూ.8లక్షలకు పైగా నిధులు రావాల్సి ఉంది. కానీ గత మూడేళ్లుగా బకాయిలు చెల్లించడంలేదు. ఫలితంగా నిధులు లేనికారణంగా కుర్చీలు, బెంచీలు, పుస్తకాలు కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొంది.

**అపరిశుభ్రంగా పరిసరాలు**

గ్రంథాలయ పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. సమీప ఇళ్లవారు చెత్తను గ్రంథాలయ ఆవరణలోనే పారబోస్తున్నారు. రాత్రివేళలో గ్రంథాలయ ఆవరణ అసాంఘిక కార్యాకలాపాలకు అడ్డాగా మారింది. మందుబాబులు గ్రంథాలయం మెట్లపై మద్యం సేవించి సీసాలు పగులగొట్టి పోతున్నారు. గతంలో విద్యుత్ మీటర్, మెట్లు, అరుగులు ధ్వంసం చేశారు.

**ఆవరణలో చెత్త వేస్తున్నారు**



గ్రంథాలయం ఆవరణంతా దుర్వాసన వస్తోంది. చుట్టు ప్రక్కల వారు చెత్తపారబోస్తున్నారు. రాత్రివేళ మద్యం సేవించి బీరుసీసాలు పగులగొట్టి పోతున్నారు. పోలీసులు గస్తీ నిర్వహించాలి.

– ఆకుల శోభ, స్వీపర్

## సన్న బియ్యం పంపిణీలో కేంద్రం వాటా చెప్పాలి



బీజేపీ జెండా ఆవిష్కరిస్తున్న ఉట్కూరి అశోక్

**యాదగిరిగుట్ట రూరల్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యంలో కేంద్ర ప్రభుత్వం వాటా కూడా ప్రజలకు చెప్పాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. శనివారం యాదగిరిగుట్ట మండలంలోని మైలార్‌గూడెం గ్రామంలో నిర్వహించిన గావ్ ఛలో అభియాన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అటల్ జీ యోజన్ కింద ఇళ్లు ఇస్తే, వాటికి పేరు మార్చి, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, మండల అధ్యక్షురాలు గుంటిపల్లి మహేశ్వరి, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, గ్రామశాఖ అధ్యక్షుడు కాదూరి ప్రమోద్ కుమార్, నాయకులు మహేష్, మధు, విజయ్, మురళి, యాదగిరి, ముత్యం తదితరులు పాల్గొన్నారు

**బీజేపీ నాయకుల గావ్‌చలో బస్తీ చలో**

**మోత్కూరు:** గావ్ చలో.. బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా శనివారం మోత్కూరు మున్సిపాలిటీలోని 6వ బూత్, 9వ బూత్‌లో బీజేపీ పట్టణ అధ్యక్షురాలు చాడ మంజులరెడ్డి, ఇన్‌చార్జ్, అసెంబ్లీ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో ఉపాధి హామీ కూలీలను కలిసి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో 6వ బూత్ ఇన్‌చార్జ్ అన్నెపు సత్యనారాయణ, 9వ బూత్ ఇన్‌చార్జ్ అన్నెపు సత్యనారాయణ, బీజేపీ మండల అధ్యక్షుడు గూదె మధుసూదన్, నాయకులు కొణతం నాగార్జున్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ట్యాంక్, స్పోర్ట్స్ కిట్ల అందజేత

**భూదాన్‌పోచంపల్లి:** అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని భూదాన్‌పోచంపల్లి మండలంలోని జలాల్‌పురం ప్రాథమిక పాఠశాలకు శనివారం జాంభవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంక్, విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో గోరంటి ప్రదీప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శాపాక భిక్షపతి, యూత్ గౌరవ అధ్యక్షులు శాపాక శంకర్, శాపాక స్వామి, అధ్యక్షుడు శాపాక జంగయ్య, ఉపాధ్యక్షుడు మహంకాళి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తా

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిపల్లిలో రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభిస్తున్న విప్ బీర్ల ఐలయ్య

**యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని యాదగిరిపల్లి చౌరస్తా నుంచి గాంధీ నగర్ వరకు బీటీ రోడ్డు మరమ్మతు పనులను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట పట్టణంలోని ఆయా కాలనీల్లో గుంతలుగా మారిన రోడ్లకు మరమ్మతులు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవలందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు భిక్షపతి, గుండ్లపల్లి భరత్‌గౌడ్, సీస కృష్ణగౌడ్, కాటబత్తిని ఆంజనేయులు, ఆకుల గణేష్, రాంచందర్, గుడ్ల నరేష్, బుగ్గ ఆంజనేయులు, బూడిద భాస్కర్, ఎరుకల హేమేందర్ తదితరులున్నారు.

**అన్నివర్గాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం**

**రాజాపేట:** అన్నివర్గాల అభివృద్ధే ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం రాజాపేట మండలంలోని మల్లగూడెం, పాముకుంట బీటీరోడ్డు పనులకు, పారుపల్లి, సింగారం గ్రామాల్లో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. బొందుగుల గ్రామంలో గ్రామస్తులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం పారుపల్లి వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు పరిశీలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుగిగె పెంటయ్య గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వక్ఫ్ చట్టం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం



వక్ఫ్‌బోర్డు అంశాలపై రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జహంగీర్, గోదా శ్రీరాములు

**భువనగిరిటౌన్:** భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్న నూతన వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలని శనివారం భువనగిరి పట్టణ కేంద్రంలోని సీపీఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ అధ్యక్షతన చర్చా గోష్టి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, న్యాయవాది ఎంఏ. రహీం, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, బట్టు రామచంద్రయ్య, ఏశాల అశోక్, మాటూరి బాలరాజు,మైనారిటీ నాయకులు అజీమ్, ఇక్బాల్ చౌదరి, షేక్ మీరా, లాయిక్ అహ్మద్, మజహర్ ప్రముఖ సామాజిక నాయకులు కర్తాల శ్రీనివాస్, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ, కోమటిరెడ్డి రెడ్డి చంద్రారెడ్డి పాల్గొన్నారు.

## కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణకు ఉద్యమించాలి



మాట్లాడుతున్న రాములు

**సంస్థాన్ నారాయణపురం:** ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణకు కార్మికులు ఉద్యమించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి గోరేటి రాములు, ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. శనివారం సంస్థాన్ నారాయణపురంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మహాసభ నిర్వహించారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతున్నాయన్నారు. కార్మికులు ఐక్యంగా ఉండి వాటిని తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమంలో ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్ద శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చన గోని గాలయ్య, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దాసరి లక్ష్మయ్య, కలకొండ సంజీవ, మల్లారెడ్డి, శంకరయ్య, సత్యనారాయణ, సంజీవ, లింగస్వామి, నర్సింహ, పెద్దులు తదితరులున్నారు.

## రేపటి నుంచి యువ చైతన్య సైకిల్ యాత్ర

**భూదాన్‌పోచంపల్లి:** జిల్లావ్యాప్తంగా ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న యువ చైతన్య సైకిల్‌యాత్రను జయప్రదం చేయాలని డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం అన్నారు. శనివారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో సైకిల్‌యాత్ర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంచాల మధు, దుబ్బాక జగన్, పెండెం రాజు, చుక్క రజనీకాంత్, సాయి, అనిల్ పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ శోభాయాత్ర



సంస్థాన్ నారాయణపురం: ర్యాలీలో పాల్గొన్న హనుమాన్ భక్తులు, యువజన సంఘాల నాయకులు



భూదాన్‌పోచంపల్లి: ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లింగస్వామి

**భువనగిరి:** వీర హనుమాన్ జయంతిని పురస్కరించుకుని భువనగిరి పట్టణంలో శనివారం విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక హౌజింగ్ బోర్డు కాలనీ సమీపంలోని పేరుమాండ్ల హనుమాన్ దేవాలయం నుంచి శోభాయాత్రను హనుమాన్ కథ ప్రవక్త కార్తీక్, డీసీపీ ఆక్షాంశ్ యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి ప్రారంభించారు. శోభాయాత్రలో భాగంగా యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పోత్నక్ రాఘవేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పోలా శ్రీనివాస్ గుప్తా, కార్యదర్శి సుక్కల శ్రీశైలం యాదవ్, కోశాధికారి చామ రవీందర్, ఉపాధ్యక్షులు పసునూరి మనోహర్, వేణు, శ్రీనివాస్, కందికొండ సహదేవ్,, అంజయ్య, సతీష్,బాలరాజు, బజరంగ్‌దళ్ నాయకులు శ్రవణ్, నవీన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి:** పట్టణ కేంద్రంలో శనివారం విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ సంయుక్త ఆధ్వర్యంలో వీర హనుమాన్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మార్కండేశ్వరస్వామి దేవాలయం నుంచి అయ్యప్పస్వామి దేవాలయం వరకు వీరహనుమాన్ విజయయాత్ర బైక్ ర్యాలీని మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, మాజీ కౌన్సిలర్ గుండు మధు ప్రారంభించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ మండల అధ్యక్షుడు కటకం తుకారాం, జిల్లా గోరక్ష ప్రముఖ్ బల్ల దుర్వాసులు, భజరంగ్‌దళ్ మండల కన్వీనర్ కాముని మనోజ్, పట్టణ అధ్యక్షుడు దోర్నాల సతీష్, ప్రధాన కార్యదర్శి సీత మణికంఠ పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో హనుమాన్ యాత్ర ప్రారంభిస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

**అడ్డగూడూరు:** మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో నివారం హనుమాన్ జయంతి నిర్వహించారు. మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో మార్కెట్ మాజీ చైర్మన్ వల్లంభట్ల పూర్ణచంద్రరావు దంపతులు పత్యేక పూజలు చేశారు. అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వల్లంభట్ల రవీందర్‌రావు, కన్నెబోయిన గంగరాజు, వల్లంభట్ల వేణు, అంజనేయులు, నాగయ్య, తదిరతులు పాల్గొన్నారు.

**రామన్నపేట:** హనుమాన్ జయంతిని పురస్కరించుకుని శనివారం రామన్నపేట మండల కేంద్రంలోని ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పంచామృత అభిషేకం అనంతరం స్వామివారికి ఆకుపూజ నిర్వహించారు.

**ఆత్మకూరు(ఎం):** ఆత్మకూరు(ఎం) మండలంలోని రహీంఖాన్‌పేట స్టేజీ వద్ద నూతనంగా నిర్మించిన దేవాలయంలో శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం విగ్రహా ప్రతిష్ట నిర్వహించారు. శనివారం యంత్రస్థాపన అనంతరం శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

**మోత్కూరు:** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో శనివారం హనుమాన్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా వ్యవసాయ మార్కెట్ నుంచి కొత్త బస్టాండ్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బిల్లపాటి గోవర్ధన్‌రెడ్డి, గుండు శ్రీను, గుణగంటి శ్రీధర్, అన్నెపు నరసింహ, పాలోజు శేఖరాచారి, నూనెముంతల సాయి హర్షిత్ పాల్గొన్నారు.

**గుండాల:** హనుమాన్ జయంతిని పురస్కరించుకుని గుండాల మండలంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాజు, శేఖర్, ఉపేందర్, శ్రీకాంత్, శేఖర్ పాల్గొన్నారు.

**ఆలేరురూరల్:** హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలో హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పుట్ట మల్లేషం, వస్పరి శంకరయ్య, బోట్ల పరమేశ్వర్, మోరిగాడి వెంకటేష్, రమణారెడ్డి, బాలరాజు పాల్గొన్నారు.

**చౌటుప్పల్:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో శనివారం రాత్రి హనుమాన్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. స్థానిక తంగడపల్లి రోడ్డులోని శ్రీపాటిమీది భక్తాంజనేయస్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్రను మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి ప్రారంభించారు. చిన్నకొండూర్ రోడ్డులో హైస్కూల్ వద్ద మారుతీనగర్‌లోని శ్రీపెరుమాండ్ల ఆంజనేయస్వామి దేవాలయం నుంచి నిర్వహించిన యాత్రను ఆలయ కమిటీ అధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు ప్రారంభించారు.

**రాజాపేట:** మండలంలోని పుట్టగూడెం, రాజాపేట గ్రామాల్లో శనివారం హనుమాన్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత, చందనాభిషేకాలు చేశారు. కార్యక్రమలో అర్చకుడు చలివేదుల రామకృష్ణశర్మ, నాయకులు రాంజీ నాయక్, సదానందం, దామోదర్, లక్ష్మయ్య, బాలకిషన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యస్థాపనకు రథయాత్ర

**వలిగొండ:** బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యస్థాపనకు ధర్మ సామాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మా భూమి రథ యాత్రను విజయవంతం చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా నాయకుడు ఎర్ర రాకేష్ కోరారు. ఈ నెల 14 నుంచి జూలై 11 2028 వరకు ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న లక్ష కిలోమీటర్ల పాదయాత్ర పోస్టర్‌ను శనివారం వలిగొండ మండలం గోకారంలో ఆవిష్కరించారు. బందెల రవి, లింగస్వామి, అనిల్ రాజు, సాయి వరుణ్, ఎల్లయ్య, బాలయ్య పాల్గొన్నారు.

## సామాజిక అసమానతలు రూపుమాపిన మహోన్నతుడు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలను ఆవిష్కరిస్తున్న ఆలేరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి

- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**తుర్కపల్లి:** సమాజంలో సామాజిక ఆర్థిక అసమానతలను రూపుమాపిన మహోన్నతుడు అంబేద్కర్ అని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. మాదాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ.. అంబేద్కర్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన ఆశయాలను సాధించాలన్నారు. కార్యక్రమంలో సూదగాని హరిశంకర్‌గౌడ్, పలుగుల శ్రీనివాస్, నర్సింహులు, క్రిష్ణ, అనిల్‌కుమార్, ఉపేందర్, సంతోష్‌నాయక్ పాల్గొన్నారు.

**అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఆవిష్కరణ**

**రాజాపేట:** మండలంలోని బొందుగుల గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలను శనివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**భీమ్ యాత్రను విజయవంతం చేయాలి**

**భువనగిరిటౌన్:** భువనగిరి పట్టణంలో ఈ నెల 14న నిర్వహించే భీమ్ యాత్రను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ కోరారు. శనివారం భువనగిరి పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ముస్లిం మైనార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పోత్నక్ ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, బట్టు రామచంద్రయ్య, అనురాధ, రహీం, ఇక్బాల్ చౌదరి, షైక్ మీరా, ఎండీ మజర్, ఖాజా అజిమోద్దీన్, అక్తర్, అబేద్‌అలీ, అమనాథ్, సిరాజ్, సలాద్దీన్, ఇక్బాల్ పాల్గొన్నారు.

## ఇంటర్ బోర్డు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**భువనగిరిటౌన్:** ఖమ్మంలో 25, 26, 27తేదీల్లో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి కోరారు. శనివారం భువనగిరిలో జిల్లా అధ్యక్షుడు చింతల శ్రీను అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభల కరపత్రాలు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. ఇంటర్ బోర్డు సంస్కృతాన్ని ద్వితీయ భాషగా తీసుకురావాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కల్లూరి మల్లేశం, జిల్లా కార్యదర్శి లావుడియ రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు శివాని, జిల్లా ఉపాధ్యక్షుడు రాహుల్, జిల్లా సహాయ కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలను సద్వినియోగం చేసుకోవాలి

**ఆత్మకూరు(ఎం):** స్త్రీ, శిశు సంక్షేమానికి కృషి చేస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని అంగన్‌వాడీ టీచర్ లక్ష్మీకళ కోరారు. శనివారం ఆత్మకూరు మండలంలోని కొరటికల్ గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, తల్లులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

**బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్**

**భువనగిరి:** బీజేపీ ఆవిర్భావ వారోత్సవాల్లో భాగంగా శనివారం భువనగిరి పట్టణంలోని 89, 90 బూత్‌ల పరిధిలో బూత్ అధ్యక్షులు పంచెద్దుల శ్యామ్, రాములు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం 21, 22, 23వ వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా రెడ్డివాడలోని బస్తీ దవాఖానా పరిసరాలు శుభ్రం చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, వారోత్సవాల కన్వీనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

**రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కుర్చీలు అందజేత**

**భువనగిరి:** మండలంలోని అనంతారం గ్రామ పరిధిలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఆఫ్ ఎక్సలెన్స్ స్కూల్‌లోని గ్రంథాలయానికి రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో శనివారం రూ. 25వేల విలువ చేసే 50 ప్లాస్టిక్ కుర్చీలను అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఎండీ అనీఫ్ మెమన్, క్లబ్ మాజీ అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, గడ్డం జ్ఞాన ప్రకాష్‌రెడ్డి, డైరెక్టర్ కపిల్, యాదగిరి పాల్గొన్నారు.

**పెండింగ్ బిల్లులు చెల్లించాలి**

**భూదాన్‌పోచంపల్లి:** ఉపాధి హామీ కూలీల పెండింగ్ బిల్లులు చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు మంచాల మధు అన్నారు. శనివారం భూదాన్‌పోచంపల్లి మండలంలోని మెహర్‌నగర్‌లో పనిచేస్తున్న ఉపాధిహామీ పని ప్రదేశాన్ని సందర్శించారు. ఆయన వెంట సీపీఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, నాయకులు ఉన్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**వలిగొండ:** మండలంలోని గోకారంలో రాదారపు దానయ్యకు రూ.26 వేలు, చర్క కమలమ్మకు రూ.60 వేలు, మెడబోని ధనమ్మకు రూ.60వేలు, ఎంకటిగళ్ల మణమ్మకు రూ.60వేలు, మద్దెల ధనంజయ్యకు రూ.60వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. వీటిని శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

**వలిగొండ:** మండలంలోని మొగిలిపాక, జంగారెడ్డిపల్లె, అప్పారెడ్డిపల్లె, గురునాథ్ పల్లి, గంగాపురం, వెంకటాపురం, ముద్దాపురం, చిత్తాపురం, గోపరాజుపల్లి గ్రామాల్లో శనివారం ఆరూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ చిట్టిది వెంకట్రాంరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు జడిగే బుచ్చయ్య, గన్నెబోయిన నర్సింహ, మల్లేశం, ఆవుల స్వామి, పద్మ, లక్ష్మమ్మ, పాల్గొన్నారు.

**మజ్జిగ పంపిణీ**

**భువనగిరి:** హనుమాన్ జయంతిని పురస్కరించుకుని శనివారం భువనగిరి పట్టణంలోని ఆర్బీనగర్ చౌరస్తా, పెట్రోల్ బంక్ సమీపంలో గుర్రాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవెజ్ చిస్తీ, మున్సిపల్ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్ పాల్గొన్నారు.

**కనీస వేతనం చెల్లించాలి**

**మోటకొండూర్:** ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం రూ.400 చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం మోటకొండూర్ మండలంలోని దిలావర్‌పూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. కార్యక్రమంలో నమిలె ఎల్లమ్మ, పార్వతమ్మ, భిక్షపతి, రంగయ్య, నరేందర్, లక్ష్మి పాల్గొన్నారు.

**యాదవులకు చోటు కల్పించకపోవడం సమంజసం కాదు**

**చౌటుప్పల్:** చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గంలో యాదవులకు చోటు కల్పించకపోవడం ఎంత వరకు సమంజసమని యాదవ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్యయాదవ్ ప్రశ్నించారు. ఒక్కరికి కూడా డైరెక్టర్‌గా అవకాశం ఇవ్వకపోవడం పూర్తిగా యాదవులను అవమానించడమేనన్నారు. శనివారం చౌటుప్పల్‌లో విలేకరులతో మాట్లాడారు.

**వయోవృద్ధుల పోషణ చట్టం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ**

**ఆలేరురూరల్:** ఆలేరు పట్టణంలో శనివారం సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో ఎస్సై రజనీకర్ వయోవృద్ధుల పోషణ చట్టం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సంఘం అధ్యక్షుడు మల్లయ్య మాట్లాడుతూ.. వయోవృద్ధుల పోషణ చట్టం 2007పై అవగాహన కోసం వాల్‌పోస్టర్ రూపొందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, యాదగిరి, బాల్‌రెడ్డి, రాములు, మల్లేశం, మధుసూదన్, నర్సయ్య పాల్గొన్నారు.

**వనజీవి రామయ్యకు నివాళి**

**ఆత్మకూరు(ఎం):** వనజీవి రామయ్య మృతికి సంతాపం తెలుపుతూ శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నల్ల చంద్రస్వామి, కానుగంటి శ్రీశైలం, ఎలిమినేటి నాగేష్, కొకుంట్ల మధుసూదన్‌రెడ్డి, పైళ్ళ పద్మారెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.